అరెస్టులు కాదు.. హామీలు నెరవేర్చాలి

- ప్రభుత్వానికి ఆటో డ్రైవర్ల డిమాండ్
- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు
- ముందస్తు అరెస్ట్

మహబూబ్‌నగర్ అర్బన్ : పోలీసుల అదుపులో ఆటో జేఏసీ నాయకులు

మాగనూర్ : పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు అయిన నాయకులు

నారాయణపేట, డిసెంబర్ 20 : ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అన్నారు. ఆటో డ్రైవర్లు శుక్రవారం చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12వేలు జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా హామీ అమలు చేయకపోగా, ప్రశ్నించిన వారిని పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోలు నడవక పూట గడవడం కష్టంగా మారిందన్నారు.

ఆటో జేఏసీ నాయకుల అరెస్టు..

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 20 : ఉచిత బస్సు సర్వీస్‌తో నష్టపోతున్నామని ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఆటో జేఏసీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా అధ్యక్షుడు రాజు, పట్టణ అధ్యక్షుడు నగేశ్, వీరేశ్, సమీర్, శ్రీను, హరీశ్‌గౌడ్, మైబు, శ్రీను ఉన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, డిసెంబర్ 20 : సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడికి ఆటోడ్రైవర్లు వెళ్తుండగా జడ్చర్ల పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆటోడ్రైవర్లను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచికత్తుపై వదిలి పెట్టినట్లు సీఐ తెలిపారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను కూడా ముందస్తు అరెస్టు చేసినట్లు తెలిపారు.

ఉచిత ప్రయాణ పథకాన్ని రద్దు చేయాలి

మాగనూరు, డిసెంబర్ 20 : మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణా పథకాన్ని రద్దు చేయాలని ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు రాజేందర్‌గౌడ్ అన్నారు. సమస్యలపై అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తారని మాగనూరు, కృష్ణలో ఆటో డ్రైవర్లు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు.

కందులు క్వింటా రూ.9,709

నారాయణపేట టౌన్, డిసెంబర్ 20 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో 2,760 క్వింటాళ్ల ఎర్రకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.8,652, కనిష్ఠంగా రూ.7వేల ధర పలికాయి. 486 క్వింటాళ్ల తెల్లకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.9,709 కనిష్ఠంగా రూ.7,500 ధర పలికాయి. 2.40 క్వింటాళ్ల హంసరకం ధాన్యం విక్రయానికి రాగా క్వింటాకు రూ.2,200 ధర పలికాయి. 702 క్వింటాళ్ల హంసరకం ధాన్యం విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,636 కనిష్ఠంగా రూ.2వేల ధర పలికినట్లు యార్డు సూపర్‌వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

గణిత మెటీరియల్ పంపిణీ

జడ్చర్ల, డిసెంబర్ 20 : మండలంలోని గంగాపూర్ ఉన్నత పాఠశాలకు గణితానికి సంబంధించిన మెటీరియల్‌ను గంగాపూర్ శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు.

కాలుష్య పరిశ్రమను ఎత్తివేయాలి

బాలానగర్, డిసెంబర్ 20 : కాలుష్యకారక పరిశ్రమలను ఎత్తివేయాలని బహుజన నిర్మాణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. కాలుష్యకారక పరిశ్రమలను ఎత్తివేయాలని ఈనెల 23వ తేదీన తాసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు.

నేడు మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్

మక్తల్, డిసెంబర్ 20 : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శనివారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్‌రాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు ధర్నా కార్యక్రమానికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మద్యంతాగి వాహనాలు నడపరాదు

నారాయణపేట, డిసెంబర్ 20 : మద్యం తాగి వాహనాలు నడపరాదని ఏఎస్సై ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలన్నారు.

పోగొట్టుకున్న డబ్బులు రైతుకు అందజేత

మరికల్, డిసెంబర్ 20 : రైతు పోగొట్టుకున్న డబ్బులను తిరిగి అందజేసిన ఘటన మండలంలోని చోటుచేసుకున్నది. పెద్దచింతకుంటకు చెందిన రైతు తిమ్మన్న గురువారం నారాయణపేటలో కందులు విక్రయించడానికి వెళ్లాడు. కందులు అమ్మివచ్చిన డబ్బులను జేబులో పెట్టుకున్నాడు. మరికల్‌కు రాగానే డబ్బులను చూసుకోగా కనబడలేదు. దీంతో తిరిగి పెద్దచింతకుంటకు వెళ్లి జేబులో చూసుకోగా డబ్బులు లేక పోవడంతో వెంటనే మరికల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్సై రాములు సీసీ కెమెరాల్లో డబ్బులు పడిపోయిన విషయం గుర్తించి ఆ వ్యక్తితో డబ్బుల గూర్చి ఆరాతీయగా రూ.50వేల రోడ్డుపై దొరికినట్లు చెప్పాడు. డబ్బును శుక్రవారం సీఐ కార్యాలయంలో రైతు తిమ్మన్నకు సీఐ, ఎస్సై అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల వల్ల అనేక లాభాలున్నాయని తెలిపారు. రైతుతిమ్మన్న తమ గ్రామ స్టేజీ దగ్గర కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, కృష్ణారెడ్డి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీఈ సెట్ కన్వీనర్‌గా తెలంగాణ వారికే అవకాశం కల్పించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 20 : ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్టు నిర్వహణ కన్వీనర్‌గా తమిళనాడు ప్రాంతానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించారని, వెంటనే ఆయనను మార్చాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్‌కు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యామండలి టీజీ పీఈ సెట్ నిర్వహణ బాధ్యతలు పాలమూరు యూనివర్సిటికి అవకాశం కల్పించడం ఎంతో శుభపరిణామమన్నారు. యూనివర్సిటీ ప్రతిష్టను మరింత పెంచేందుకు ఇది ఎంతగానో దోహద పడుతుందన్నారు. కన్వీనర్‌గా తమిళనాడు ప్రాంతానికి చెందిన వ్యక్తికి కాకుండా తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్లకు అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్, పీయూ జేఏసీ చైర్మన్ రాము, ఎంఎస్ఎఫ్ వర్సిటీ అధ్యక్షుడు గణేశ్, ఉపాధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ చట్టాలను తెలుసుకోవాలి

న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న అసిస్టెంట్ పీపీ సురేశ్

నారాయణపేట రూరల్, డిసెంబర్ 20 : మండలంలోని శాసన్‌పల్లిలో శుక్రవారం జిల్లా న్యాయసేవా సంస్థ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ హాజరై మాట్లాడారు. ప్రతిఒక్కరూ రాజ్యాంగంలోని చట్టాలను తెలుసుకోవాలన్నారు. అనంతరం చీఫ్ లీగల్‌ఎయిడ్ లక్ష్మీపతిగౌడ్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీల రూ.3లక్షల ఆదాయం ఉన్నవారు ఉచిత న్యాయ సలహా పొందవచ్చన్నారు. మీ సమస్యలను 15100కు ఫోన్ చేయడం వల్ల పరిష్కారం దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

నవాబ్‌పేట దవాఖానలో కేట్‌కట్ చేస్తున్న వైద్య సిబ్బంది

నవాబ్‌పేట, డిసెంబర్ 20 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం వైద్య సిబ్బంది సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు రఫీక్, శ్రవణ్‌కుమార్, రాములు, శరబలింగం, భాగ్యలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు మహిళా మృతి

అరవిందమ్మ (ఫైల్)

దామరగిద్ద, డిసెంబర్ 20 : పాముకాటుకు మహిళ మృతి చెందిన ఘటనా శుక్రవారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మండలంలోని బాపన్‌పల్లికి చెందిన జనగారి అరవిందమ్మ (58) ఉదయం తన ఇంటి ఎదుట అరుగుమీద కూర్చున్న సమయంలో కాలికి ఏదో కరిచినట్లు అనిపించి టీ తాగుతూ కూర్చుంది. కొద్దిసేపటికి స్పృహ కోల్పోవడంతో బంధువులు జిల్లా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. అంతలో అరుగుకు ఉన్న రాళ్ళు తొలగించి చూడగా దానిలో నాగుపాము ఉండడంతో చంపివేశారు.

బాధితులకు న్యాయం చేయాలి

- ఎస్పీ జానకి

మాట్లాడుతున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 20 : ప్రతి కేసులో పారదర్శకంగా, పకడ్బందీగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ జానకి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలపై దృష్టి సారించి, నమోదైన ప్రతి కేసులో పారదర్శకమైన విచారణ చేపట్టాలన్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, యాఐ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు. దొంగతనాల కేసులను చేధించడంలో పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు తగిన ప్రణాళిక రచించి ముందు కెళ్లాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఎస్పీ సీఐ శివకుమార్, సీఐలు, ఎస్సైలు, ఎస్పీ పీఆర్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

వలంటీర్ల పాత్ర కీలకం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 20 : జాతి నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల పాత్ర ఎంతో కీలకమని పీయూ అధ్యాపకుడు రాజశేఖర్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీ అతిథి గృహం పరిసర ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్-9 వలంటీర్లు చేస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం 4వ రోజుకు చేరుకున్నది. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎస్ఎన్ అర్జున్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై ఎస్ఎస్‌ఏ ఉద్యోగుల నిరసన

మోకాళ్లపై నిరసన తెలుపుతున్న సమగ్రశిక్షా ఉద్యోగులు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 20 : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ పార్కు వద్ద సమగ్రశిక్షా ఉద్యోగుల దీక్ష శుక్రవారానికి తొమ్మిదోరోజుకు చేరింది. ఉద్యోగులు మోకాళ్లపై నిలబడి వినూత్నరీతిలో నిరసన తెలిపారు. భాషోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సింహులు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బాలరాజు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ దీక్షకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. కార్యక్రమంలో గౌరమ్మ, విజయ, శాలిని తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఎస్ ఫిజికల్ డైరెక్టర్‌కు అరుదైన గుర్తింపు

సత్యభాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న పీడీలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 20 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం క్రిస్టియన్‌పల్లిలోని ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సత్యభాస్కర్‌రెడ్డికి అరుదైన గుర్తింపు లభించింది. డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ప్రొఫెసర్ హోదా దక్కడంతో ఉమ్మడి జిల్లాలోని పీడీలు ఆయనను శుక్రవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పీయూ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రొఫెసర్ హోదా ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో దక్కడం చాలా గర్వకారణమని, ఉమ్మడి జిల్లాలోనే మొట్ట మొదటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీలు వెంకటేశ్, మౌలానా, కతలప్ప తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడిగా రవి

తాసీల్దార్ రవిని సత్కరిస్తున్న మాజీ జెడ్పీటీసీ

ఊట్కూర్, డిసెంబర్ 20 : రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడిగా ఊట్కూర్ తాసీల్దార్ రవి ఎంపికయ్యారు. శుక్రవారం మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, జేవీవీపీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు హాజమ్మ, సామాజిక కార్యకర్త నారాయణ సత్కరించారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు

కేజీబీవీ పాఠశాల గేటు వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

నారాయణపేట, డిసెంబర్ 20 : తమ డిమాండ్ల పరిష్కారానికి సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు, ప్రభుత్వానికి మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి నరహరి అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని కేజీబీవీ పాఠశాల గేటువద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిమాండ్ల పరిష్కారానికి సమగ్రశిక్షా ఉద్యోగులు 10 రోజులుగా సమ్మె చేపట్టడంతో బోధించే ఉపాధ్యాయులు విధులకు హాజరుకావడం లేదన్నారు. ఇప్పటికే పదోతరగతి వార్షిక పరీక్షల టైంటేబుల్ కూడా వచ్చిందని, కానీ సిలబస్ పూర్తికాక విద్యార్థులు నష్టపోవల్సి వస్తుందన్నారు. తక్షణమే విద్యార్థులకు, కేజీబీవీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్, నాయకులు భానుప్రసాద్, శ్రీహరి, వెంకటేశ్, రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 20 : జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోఖాన్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని అకాడమీ కార్యాలయంలో ఒబేదుల్లా కొత్వాల్ ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో ఈనెల 29వ తేదీ నుంచి జరిగే రాష్ట్రస్థాయి కరాటే కుమితే పోటీల్లో మహ్మద్ జమీల్, షరీఫ్, మొహినుద్దీన్, బాలే షరీఫ్ పాల్గొంటారని కోచ్ జాహంగీర్ పాషా తెలిపారు.

అభినందించిన ఉపాధ్యాయులు

నవాబ్‌పేట, డిసెంబర్ 20 : మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రూపావతి తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి కరాటే పోటీల్లో సిద్ధార్థ పాఠశాలకు చెందిన హర్షిత్, గణేశ్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులతోపాటు కరాటే మాస్టర్లు అశ్వక్, లక్ష్మణ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా స్థాయి సైకిల్ పోటీలు ప్రారంభం

జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి

మక్తల్, డిసెంబర్ 20 : సీఎం కప్ పోటీల్లో భాగంగా శుక్రవారం జిల్లా స్థాయి 10 కిలోమీటర్ల సైకిల్ పోటీలను డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి ప్రారంభించారు. 300 మంది క్రీడాకారులు పోటీలకు హాజరుకాగా, ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్‌లోని మహేశ్వరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సైకిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం, మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్ల సర్వే పరిశీలన

ధన్వాడ, డిసెంబర్ 20 : మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్రవారం ఎంపీడీవో సాయిప్రకాశ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోటూర్, కిష్టాపూర్‌లో సర్వేను పరిశీలించి అన్‌లైన్ చేసే విధానంపై ఆరాతీశారు. కార్యక్రమంలో కార్యదర్శులు రాఘవేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరబద్రీయ సంఘం కమిటీ ఎన్నిక

నారాయణపేట, డిసెంబర్ 20 : పట్టణంలో శుక్రవారం వీరబద్రియ సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా భీమేశ్, ఉపాధ్యక్షుడిగా శివారాజు, ప్రధాన కార్యదర్శిగా గోపి, కోశాధికారిగా బాలరాజు, సహాయ కార్యదర్శిగా చంద్రశేఖర్, రాజును ఎన్నుకున్నారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు J.K.Sharada Bai W/o J K Anil, age 42 years, Occ: Business, R/o H.No. 18-52, Mainbazar Utkoor Village & Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open Plot bearing No.8 admeasuring 120.00 Sq. Yrds. situated at Utkoor Village & Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** Plot No.09, **West:** Plot No.7, **North:** 15" Road, **South:** 15" Road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు MD Imran S/o MD Nanne Sab, age 32 years, Occ: Business, R/o H.No.4-113, Chinnaporla (V), Utkoor Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open Plot bearing No.62 admeasuring 88.88 Sq. Yrds. situated at Makthal Village & Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** 15 Canel, **West:** Plot No.62, **North:** 20" Road, **South:** Plot No.61.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Dandu Venkat Reddy S/o Dandu Srinivas Reddy, age 40 years, Occ: Business, R/o H.No.2-29, Appampally Village, Marikal Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower,** Dandu Savitramma W/o Dandu Venkat Reddy, age 36 years, Occ: Business, R/o H.No.2-29, Appampally Village Marikal Mandal, Narayanpet Dist., **Co-Borrowers / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open Plot bearing No.5 admeasuring 194.25 Sq.Yrds, situated at Marikal Village & Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** 18" Road, **West:** Open Plot of Others, **North:** Plot of Janardhan Reddy, **South:** Plot of Vadla Raju.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. Baccham Mannelu S/o Bacham Venkatanna, age 45 years, Occ: Business, R/o H.No. 4-82, Chittanoor (V), Marikal Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower,** Smt. Baccham Sugunamma W/o Baccham Mannelu, age 42 years, Occ: Business, R/o H.No.4-82, Chittanoor Village, Marikal Mandal, Narayanpet Dist., **Borrowers / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open plot bearing plot No.61 part & 62 part together admeasuring 110.00 Sq.Yrds in Sy.No.27/A situated at Marikal Village of Marikal Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** 10 Ft wide Road, **West:** Part of plot No.4 & plot No.5, **North:** Plot No.62, **South:** Part of Plot No.61.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలి
- అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి
- లోకేషన్ యాప్‌లో వివరాలు పొందుపర్చాలి
- కలెక్టర్ విజయేందిరబోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 20: ఫీల్డ్‌లో ఒక్క సూపర్‌వైజర్ కూడా కన్పించడం లేదు. ఏమైనా అంటే ఫీల్డ్‌లో ఉన్నామని సమాచారం ఇస్తున్నా.. క్షేత్రస్థాయిలో ఎక్కడా తారసపడటం లేదంటూ కలెక్టర్ విజయేందిరబో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సీడీపీవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమశాఖ సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించడంలోనూ అలసత్వం వహిస్తున్నారని, ఎంతమాత్రం ఉపేక్షించదగ్గ పరిణామం కాదని హెచ్చరించారు. బరువు తక్కువ ఉన్న 5 సంవత్సరాల్లోపు పిల్లలను గుర్తించి ఎన్ఆర్‌సీ సెంటర్‌కు పంపించాలని, సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసే సమయంలో లోకేషన్‌తో వచ్చే ఫొటోలను యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. గర్భిణుల ఇంటికి వెళ్లి వారి వివరా